# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

**MAY-2013**

సంవత్సర చందా రూ.50/-

## సంక్షిప్త వార్తలు

2013 ఏప్రియల్ 12వ తేదీ శుక్రవారం నాడు విశాఖపట్టణంలో యున్న విశాఖ వేలీ బైబిలు కాలేజీలో బైబిలు విద్యనభ్యసించిన రెండవ బేచీ విద్యార్థులకు పట్టప్రదాన మహోత్సవకార్యక్రమము ఘనముగా జరిగినది. రెండవ బేచీలో విద్యను విజయవంతముగా పూర్తిచేసిన 13గ్గురకు పట్టప్రదానము చేయబడినది. అమెరికా నుండి ప్రత్యేకముగా ఈ కార్యక్రమమునకు విచ్చేసిన సోదరులు జెర్రీబేట్స్ గారు విద్యార్థులకు డిప్లొమాలను ప్రదానము చేయగా, సోదరి పాలాబేట్స్‌గారు వారికి మెడల్స్‌ను బహుకరించిరి. ఆసందర్భముగా సోదరులు జెర్రీబేట్స్‌గారును, జాషువాగూటం గారును చక్కటి వాక్యసందేశములనిచ్చిరి. విశాఖ వేలీ బైబిల్‌స్కూల్‌డైరక్టర్ యమ్. సామ్యూల్‌రాజు గారి క్రమశిక్షణతో కూడిన పరిచర్య ద్వారాను, వి.వి.బి.సి.డీన్ జాన్‌డీన్, ప్రిన్సిపాల్ విజయకుమార్‌గార్ల యొక్కయు, వివిబిసి బృందము యొక్కయు నిర్విరామ కృషివలన విశాఖ వేలీ బైబిలుస్కూల్ మంచి ఫలితములను ప్రభువు కొరకు సాధించుచున్నది.

2013 ఏప్రియల్ 15,16,17 తేదీలలో సోదరులు జాషువాగూటం గారును, వారి సతీమణి కవితాగూటం, రెండవకోడలు హరిత రత్న గూటం గారితో కలిసి ఒరిస్సాలో నవ్‌రంగ్‌పూర్, కోరాపుట్ పట్టణములను దర్శించిరి. కోరాపుట్‌లో కొంతమందికి ఒరియాభాషలో బైబిళ్లను బహూకరించిరి. మార్చి నెలలో సోదరులు ఒరిస్సాలో బెర్హాంపూర్‌లో జరిగించిన సువార్త పరిచర్యను గూర్చి చదువరులకు విదితమే.

2013 ఏప్రియల్ 23వ తేదీ మంగళవారం తాడేపల్లిగూడెం సిపాయిపేటలో క్రీస్తుసంఘ సువార్తికులు సదస్సు జరిగెను. "నేడు పరిశుద్ధాత్ముడు ఎట్లు పని చేయుచున్నాడు" అను అంశము ఆరోజు చర్చించబడెను. సోదరులు యస్. యస్. సామ్యూల్ (రాజమండ్రి) గారు అధ్యక్షులుగా యుండి సదస్సును చక్కగా నడిపించిరి. సోదరులు బెన్హర్‌గారు, రవికుమార్‌గార్లు ప్రార్ధనలు సలిపిరి. ఏలూరులో పనిచేయుచున్న కె.శతానందకుమార్ గారు మొదట ప్రసంగము చేయగా, సోదరులు బాబీ (అమలాపురం). జి. షద్రక్ (పాలకొల్లు) యన్. ఏలియా (దేవగుప్తం), జాషువాగూటం గార్లు ఇయ్యబడిన అంశమును లేఖనానుసారముగా చర్చించిరి.

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.o. Box -80, Kakinada, A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 32 | మే - 2013 | సంచిక - 10


## సంఘము అనగా ఏమిటి ?

### (The Church, What is it)

క్రీస్తు సంఘము క్రొత్తనిబంధన సంస్థయై యున్నదని యిదివరకొకసారి మనము నేర్చుకొని యుంటిమి. క్రీస్తుసంఘమును గూర్చి తెలిసికొనగోరి మీరు మాకు వ్రాసిన వేలకొలది ఉత్తరములకై మేము కృతజ్ఞత చెల్లించుచున్నాము. క్రీస్తుసంఘమును గూర్చి ఈరోజు కొన్ని సంగతులను క్లుప్తముగా బైబిలునుండి నేర్చుకొందము. సంఘము యొక్క ప్రాముఖ్యతను గూర్చి క్రొనిబంధన ఎక్కువ బోధించుచున్నది. ఎఫెసీ 5:25–27లో పరిశుద్ధాత్ముడు ఇట్లు లిఖించెను: "పురుషులారా, మీరును మీభార్యలను ప్రేమించుడి, అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను, ముడతయైనను, అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానము చేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దాని కొరకు తన్నుతాను అప్పగించుకొనెను". అపో.పౌలు ఇట్లు పలికెను: "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన

ఈ సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ 1:18 ఇట్లు చెప్పుచున్నది: "సంఘము మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు మీ మట్టుకు మీరును గూర్చియు నిమిత్తము ఆయన ఆదియైయుండి జాగ్రత్తగా ఉండుడి" (అపొ.కా. 20:28). మృతులలో నుండి లేచుటలో ఆదిసంభూ

దేవుని కుమారుని స్వరక్తము చేత తుడాయెను". అపొ.పౌలు మరల యిట్లు కొనబడిన ఈ సంఘము ఏమిటి? ప్రాసెను: "ఇప్పుడు మీకొరకు నేను యేసుక్రీస్తు పిలువబడినారి, శ్రమలనొర్చి అనుభవించుచున్నాను. శ్రమలయందు విధరకు తన ప్రాణమును ధారపోసిన ఈ సంతోషించుచు, సంఘము అను ఆయన సంఘము ఏమైయున్నది? ఈసంగతులను శరీరము కొరకు క్రీస్తుపడవలసిన ఈరోజు దైవవేదము నుండి కొంత కొదువైన వాటియందు నావంతు నాశరీర పరిశీలించుదాము: మందు సంపూర్ణముచేయుచున్నాను"

సంఘము ఒక ఆత్మీయ సంస్థై యున్నది. (కొలస్స) 1:24). "మరియు సమస్తమును "యేసుక్రీస్తు ద్వారా దేవునికి ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్త అనుకూలములగు ఆత్మసంబంధమైన ముపైన ఆయనను సంఘమునకు శిరస్సు బలులనర్పించుటకు పరిశుద్ధ యాజక గా నియమించెను. ఆ సంఘము ఆయన లుగా ఉండుటకు మీరును సజీవమైన శరీరము; సమస్తమును పూర్తిగా నింపు రాళ్ళువలె నుండి ఆత్మ సంబంధమైన మన్నవాని సంపూర్ణతయై యున్నది" యని మందిరముగా కట్టబడుచున్నారు" అని ఎఫెసీ 1:22-23లో వ్రాయబడియున్నది. 1 పేతురు 2:5 లో వ్రాయబడియున్నది. మనము చూచిన ఈ వాక్యముల ఈ ఆత్మసంబంధమైన మందిరము ఏమిటి? లో సంఘము క్రీస్తు శరీరమైయున్న 1తిమోతి 3:15 లో దేవుని మందిరమే దనియు, దానికి క్రీస్తే శిరస్సైయున్నా దేవుని సంఘమై యున్నదని వ్రాయబడి దనియు గ్రహించితిమి. సంఘమునకు యున్నది. గనుక సంఘము అనగా ఒక క్రీస్తుకు ఇంత సన్నిహిత సంబంధము భౌతిక భవనముకాదు గాని, అది ఆత్మీయ న్నప్పుడు మనము దాని నుండి వేరైనను మందిరమై యున్నదని మనము గ్రహించ గలము? అందుకే సంఘము క్రీస్తు వలెను. సంఘమేగాని అది నీది గాని, నాది గాని సంఘము క్రీస్తు యొక్క శరీరమై యున్నదని లేక మరిదే మానవునిది గాని కాదు. లేఖనములు బోధించుచున్నవి. కొలస్స) అందుకే "క్రీస్తుయేసు మూలముగా

సంఘములో తర తరములు సదా కాలము మహిమ కలుగునుగాక" అని ఎఫెసీ 3:21లో పరిశుద్ధాత్ముడు పలికెను. క్రీస్తుకు ఒకే ఒక్క శరీరమున్నదని ఎఫెసీ 4:4 చెప్పుచున్నది. ఆయనకున్న ఒకే సంఘమునకు క్రీస్తు ఒక్కడే శిరస్సై యున్నాడు. ఏ మానవుడు దానిపై అధికారి కాడు.

సంఘము **క్రీస్తుయొక్క పెండ్లి కుమార్తెయని** లేక భార్యయని కూడ బైబిలు నందు వర్ణించబడినది, "క్రీస్తుసంఘమునకు శిరస్సైయున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సైయున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు" అని ఎఫెసీ 5:23 చెప్పుచున్నది. పెండ్లికుమార్తె సంఘముకొరకు క్రీస్తు తిరిగి రాబోవు చున్నాడు. ఆయన వచ్చువరకు సంఘము నమ్మకముగా యుండవలెనని కోరుచున్న యెడల అది ఆయన నామమునే ధరించ వలెనుగదా. సంఘము క్రీస్తుయొక్క వధువని, భార్యయని వర్ణించబడు చున్నప్పుడు ఆమె యెవరినామమును ధరించవలెను? క్రీస్తునామమునే గదా? మిత్రుడా, నీవున్న సంఘము క్రీస్తు నామము చొప్పున పిలువబడుచున్నదా? దయచేసి ఈ విషయమును ఒకసారి ఆలోచించ వలసినదని నా మనవి.

సంఘము దేవుని యొక్క మందిరము అని క్రొత్తనిబంధనలో వర్ణించబడినది. "అంత్యదినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండలకంటె ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్టు సమస్త జనులు దానిలోనికి వచ్చెదరు" అని యెషయా ప్రవచించెను (యెషయా 2:2). యౌవ్వన సువార్తికుడైన తిమోతికి అపో. పౌలు ఇట్లు వ్రాసెను: "శీఘ్రముగా నీయొద్దకు వత్తునని నిరీక్షించుచున్నాను; అయినను నేను ఆలస్యము చేసిన యెడల దేవుని మందిరములో, అనగా జీవముగల దేవుని సంఘములో, జనులేలాగు ప్రవర్తింప వలెనో అదినీకు తెలియవలెనని యీ సంగతులను నీకు వ్రాయుచున్నాను. ఆ సంఘము సత్యమునకు స్థంభమును దాని ఆధారమునై యున్నది" (1తిమోతి 3:15).

ఎఫెసీ 3:14లో సంఘము దేవుని కుటుంబమని పిలువబడి యున్నది. నీవు దేవుని కుటుంబ సభ్యుడవా ?

సంఘము వ్యక్తిగత సభ్యులతో సమకూడినది. పౌలు యెరుషలేములోని క్రైస్తవులను పురుషులను, స్త్రీలను ఈడ్చు కొనిపోయి, చెరసాలలో వేయించి సంఘమును పాడుచేయుచుండెను" అని అపో.కా. 8:3 లో వ్రాయబడియున్నది. "పూర్వమందు యూద మతస్థుడనై యున్నప్పుడు నేను దేవుని సంఘమును

అపరిమితముగా హింసించితిని" యని గలతీ 1:13లో అతడు సాక్ష్యము పలికెను. మరల "ఒక్కశరీరములో మనకు అనేక అవయవములుండినను ఈ అవయవము లన్నిటి కిని ఒక్కటే పని యేలాగుఉండదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములై యున్నాము" అని అతడు రోమా 12:4-5 లో వ్రాసెను. సంఘము వ్యక్తిగత క్రైస్తవులతో సమకూడి నది. వారు క్రీస్తును ధరించుకొనినవారు (గలతీ 3:27). వారు క్రీస్తు నామమును ధరించుకొనినవారు. వారే క్రీస్తుసంఘము.

ఈవ్యక్తిగత సభ్యులు సంఘము లోనికి ఎట్లు వచ్చిరి? వారు క్రీస్తును ధరించుకొనినప్పుడు సంఘములోనికి వచ్చిరి. వారు క్రీస్తును ఎట్లు ధరించు కొనిరి? "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" అని గలతీ 3:27 చెప్పు చున్నది. గనుక వారు క్రీస్తును నమ్మి బాప్తిస్మము పొందినప్పుడు క్రీస్తును ధరించుకొనిరి. మార్కు 16:16 లో నమ్మిబాప్తిస్మము పొందినవాడు రక్షింప బడును అని యేసు చెప్పెను. గనుక రక్షింపబడినవారే సంఘమై యున్నారు. ఏలయనగా రక్షింపబడిన ప్రతివారిని ప్రభువు తన సంఘముతో అనుదినము చేర్చుచుండెను అని అపొ.కా. 2:47 లో వ్రాయబడి యున్నది. సంఘములో సభ్యులను ప్రభువే చేర్చును. ఆయన రక్షింపబడిన వారిని తన సంఘములో చేర్చును. గనుక క్రీస్తు సువార్త ద్వారా రక్షింపబడిన వారే క్రీస్తుసంఘము. సంఘమునకు రక్షకుడు ఆయనే.

మిత్రుడా, నీవు రక్షింపంబడితివా? ఒకవేళ రక్షింపబడితివని నీవనుకొనుచున్న యెడల నీవు ఎక్కడ ఉన్నావు? మన రక్షకుడైన క్రీస్తు స్థాపించిన సంఘములో లేని యెడల నీ ఆత్మీయ పరిస్థితిని నీవు ఒకసారి పరిశీలించుట మంచిది. ప్రభువు నందు విశ్వాసముంచుము, నీ పాపముల విషయమై మారుమనస్సు పొందుము. క్రీస్తునామమును ఒప్పుకొనుచూ పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము. అప్పుడు ప్రభువే నిన్ను తన సంఘముతో చేర్చును !!

## గోదుమలు-గురుగులు

## ( The Wheat and the Tares)

### మత్తయి 13:24-30, 36-43

పరిచయము :

యేసు భావార్ధము చెప్పిన రెండవ ఉపమానము గురుగులను గూర్చినది. మొదటిది విత్తువాని గూర్చినది.

యేసుమాటలను వినుచున్నవారందరికీ ఈ ఉపమానములలో యున్న వృత్తాంతము ఎరుకే. ఈ రెండింటిలోను ఒక విత్తువాడు, మంచి విత్తనము కనబడును. విత్తువాని ఉపమానములో, క్రీస్తుతో సహా నీతిమంతుడెవడైనను విత్తువాడే. గురుగులను గూర్చిన దాని విషయములో మంచి విత్తనము విత్తిన యజమాని యేసుక్రీస్తు మాత్రమే. విత్తువాని ఉపమానములో దేవుని వాక్యము విత్తనమని చెప్పబడినది. అయితే గురుగుల ఉపమానములో మంచి విత్తనము నీతిమంతులను సూచించుచున్నది. గురుగులు అనీతిమంతులకు రూపకముగా యున్నది.

తదుపరి రాజ్యము అనుమాట వేర్వేరుగా ఈ రెండు ఉపమానములలో వాడబడినది. బైబిలులో 'రాజ్యము' అను మాట ఆత్మీయ సందర్భములో దేవుని రాజ్యాధికారమును సూచించుచున్నది, అది సంఘమును సూచించును. విత్తువాని ఉపమానములో ఈ భావముతో అది వినియోగించబడెను. (మత్త 13:19; లూకా 8:1). గురుగులను గూర్చిన ఉపమానములోను, మీనాలను గూర్చిన ఉపమానములోను (లూకా 19:11-27), రాజ్యము అనుమాట ఈ లోకమును సూచించును. అందులో నీతిమంతులు, అనీతిమంతులు యుందురు. గురుగులను గూర్చిన ఉపమానములో రెండు ప్రశ్నలుద్భవించును, రెండు జవాబులీయబడెను.

**ఉపమానము :**

"మరియు ఆయన మరియొక ఉపమానము చెప్పెను, ఏమనగా పరలోక రాజ్యము తన పొలములో మంచి విత్తనము విత్తిన యొక మనుష్యుని పోలి యున్నది. మనుష్యులు నిద్రించుచుండగా అతని శత్రువు వచ్చి గోధుమల మధ్య గురుగులు విత్తిపోయెను. మొలకలు పెరిగి గింజ పట్టినప్పుడు గురుగులు కూడ అగుపడెను. అప్పుడు ఇంటి యజమానుని దాసులు అతని యొద్దకు వచ్చి-అయ్యా నీవు నీపొలములో మంచి విత్తనము విత్తితివి గదా, అందులో గురుగు లెక్కడ నుండి వచ్చినవనియడిగిరి. ఇది శత్రువు చేసిన పని అని అతడు వారితో చెప్పగా, ఆదాసులు మేము వెళ్లి వాటిని పెరికి కూర్చుట నీకిష్టమా ? అని అతనినడిగిరి. అందుకతడు, వద్దు గురుగులను పెరుకుచుండగా, వాటితో కూడ ఒక వేళ గోధుమలను పెళ్లగింతురు. కోతకాలము వరకు రెంటిని కలిసి యెదుగనియ్యుడి. కోత కాలమందు గురుగులను ముందుగా కూర్చి వాటిని కాల్చివేయుటకు కట్టలుకట్టి, గోధుమలను నాకొట్టులో చేర్చిపెట్టుడని కోతగాండ్రతో చెప్పుమనెను" (మత్తయి 13:24-30).

"అప్పుడాయన జనసమూహ

ములను పంపివేసి యింటిలోనికి వెళ్లగా ఆయన శిష్యులాయన యొద్దకు వచ్చి- పొలములోని గురుగులను గూర్చిన ఉపమానభావము మాకు తెలియజెప్పు మనిరి. అందుకాయన ఇట్లనెను- మంచి విత్తనము విత్తువాడు మనుష్యకుమారుడు; పొలము లోకము; మంచి విత్తనములు రాజ్య సంబంధులు; గురుగులు దుష్టుని సంబంధులు; వాటిని విత్తిన శత్రువు అపవాది; కోతయుగసమాప్తి; కొతకోయు వారు దేవదూతలు. గురుగులు ఏలాగు కూర్చబడి అగ్నిలో కాల్చివేయబడునో ఆలాగే యుగసమాప్తియందు జరుగును. మనుష్య కుమారుడు తన దూతలను పంపును; వారాయన రాజ్యములో నుండి ఆటంకములగు సకలమైనవాటిని, దుర్నీతి పరులను సమకూర్చి అగ్నిగుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును. అప్పుడు నీతిమంతులు తమ తండ్రి రాజ్యములో సూర్యునివలె తేజరిల్లుదురు. చెవులు గల వాడు వినునుగాక".

పొలము లోకమని యేసు వివరించెను. మంచి విత్తనము దేవుని రాజ్యసంబంధులు, గురుగులు దుష్టుని సంబంధులు, శత్రువు సాతాను. కోత యుగసమాప్తి. కోతకోయువారు దేవుని దూతలు .విత్తువాడు మనుష్యకుమారుడు (యేసే) యని యేసువివరించారు. మనుష్య కుమారుడనుమాట క్రొత్త నిబంధనలో ఇంచుమించు 80 సార్లు మనకు కనబడతాది. (అపొ.కా. 7:56).

గోధుమలు విత్తబడిన పొలము (లోకము) ప్రభువుకు చెందినది. ఆయాస్థికి తానే యజమానినని యేసు ఇక్కడ చెప్పుచున్నారు. "ఆకాశమునీదే, భూమినీదే. లోకమును దాని పరిపూర్ణ తను నీవే స్థాపించితివి" (కీర్తన 89:11). ఈభౌతిక విశ్వము, భూమి, దాని మీద నున్న సమస్త సృష్టి, మన శరీరాత్మలు అన్నీ సృష్టికర్తయైన దేవునికే చెందును. "భూమియు దాని సంపూర్ణతయు లోకము ను దాని నివాసులను యెహోవావే" (కీర్తన 24:1).

మంచి విత్తనము ద్వారా లభించిన పంట క్రైస్తవులు. గోధుమ పొలము లో గోధుమ మొక్కలుకానివేమైనను గురుగులే. ఈ రెండికీ మధ్యస్థలము యేదీ లేదు. క్రైస్తవులు సహజంగా ఈలోకము లో యుంటారు. గాని వారు ఈ లోక సంబంధులు కారు (యోహాను 15: 18-19;17:9-18).క్రైస్తవులు ఈ లోకము ననుకరించరాదు (రోమా 12:1-2; యాకోబు 4:4).

గోధుమల మధ్య గురుగులు మొలకెత్తడం విచారమే. ఆశ్చర్యమే. విత్తన రూపములోను, మొలకల రూపములోను గురుగులకు గోధుమలకు వ్యత్యాసము

మరింత స్పష్టముగా కనబడును. "కాబట్టి వారి ఫలముల వలన వారిని తెలిసి కొందురు" అని అందుకే యేసు చెప్పారు (మత్తయి 7:20).

గోధుమల మధ్య గురుగులు మొలకెత్తడం వలన సమృద్ధియైన పంటకు ఆటంకము కలుగును. వాటివలన నకిలీ పంట తయారగును. అదే రీతిగా ఈలోక మతములు, మతశాఖలు దేవునితో నేరుగా సంబంధము కలిగియున్నామని చెప్పుకొనుచు, చవుకబారు రక్షణను, వేర్వేరు ఆకర్షణలను ప్రజలకు కల్పించుచున్నారు. కొన్ని మతశాఖలవారు ఆదిమ క్రైస్తవ్యమును చాలదగ్గరగా అనుకరిస్తారు. తదుపరి క్రీస్తుసంఘములో కూడ మారుమనస్సు పొందనివారు పాపములో జీవిస్తుయున్న వారుండవచ్చును. వారిని గూర్చి మిగతా వారికి తెలియక పోవచ్చును. వారు నశించినవారు. పాపములో యున్నవారిని మానవులు గుర్తించలేక పోవచ్చును. గాని దేవుని వారు మోసగించలేరు. ఆయన నీతిమంతులను దుష్టులను వేరు చేయును (మత్తయి 25:31-46).

మనుష్యులు నిద్రించుచుండగా ఈ గురుగులు విత్తబడెను. అంటే ఈ దుష్క్రియ రహస్యముగా, చీకటిలో చేయబడెను. అందువలన నిద్రించుచున్న మనుష్యులను నిందించ వలసిన పనిలేదు. మంచి పనివారు రాత్రులందు సహజంగా నిద్రపోవుదురుగదా. అపవాది, వాని అనుచరులకు భిన్నముగా యేసుక్రీస్తు, ఆయనపని వారు వెలుగులో పనిచేతురు (యోహాను 3:18-21). మనుష్యుల ఆత్మలను చీకటిలోనుండి వెలుగులోనికి మరల్చుటయే ప్రభువు యొక్కయు, ఆయన అనుచరుల యొక్కయు పనియై యున్నది (మత్తయి 5:14-16; అపొ.కా. 26 : 16-18).

క్రీస్తుపనిని పాడుచేయడం అపవాదికి సంతోషం. సాతానుడు క్రీస్తుకు, ఆయన సంఘముకు శత్రువు. మనము చేయు ఆత్మీయ పోరాటము ఊహించలేనంత గొప్పది. అది ఇప్పటివరకు జరిగిన ప్రపంచ యుద్ధాలన్నిటికంటె గొప్పది.

గురుగులు ఉపమానములో రెండవ విత్తువాడు శత్రువు, దుష్టుడు, అపవాదియని చెప్పబడినది (మత్తయి 13:25,28, 38-39). ఈ కోణములలో చూస్తే శత్రువు గురుగులను విత్తినప్పుడు దురాక్రమణ చేయుచున్నాడు. గృహయజమాని ఆస్థిలో రహస్యముగా ప్రవేశించి అతడు అతిక్రమించాడు, హానికలిగించు ఉద్దేశ్యముతో యజమాని ఆస్థిలో ప్రవేశించాడు గనుక వాడు శత్రువు. మరియు ముఖ్యముగా వాడు శత్రువు గనుక సహజముగా వానికి ప్రవేశము లేదు. ఈ శత్రువు పిరికివాడుకూడ.

కొంతకాలము పెరిగిన తరువాత గురుగులు మంచి పంటకు అభ్యంతరములని వెంటనే గుర్తించబడెను. శత్రువు యొక్క అసహ్యస్వభావాన్ని వెళ్లగక్కుటకే గురుగులు విత్తబడెను. గోధమల మధ్య గురుగులు విత్తబడినందున ఎవరికీ లాభముచేకూరదు. కోతకాలమందు గురుగులను వేరు చేయుటకు గృహ యజమాని సంకల్పించెను. గోధుమల నుండి గురుగులను కోతకాలమందు వేరుచేయడం, కష్టతరమైన, దు:ఖకరమైన పని.

ఈ ఉపమానములో కోత యుగ సమాప్తిని, తీర్పును సూచించుచున్నది. గనుక యిది తీర్పును గూర్చిన ఉపమానము. అంతిమ తీర్పు తప్పక వచ్చును. నీతిమంతులు అనీతిమంతులు వేరేచేయబడుదురు (2పేతురు 3:10,12;ప్రకట 20:11-15;మత్త 24:31,46). కోతయైన తీర్పు ఎప్పుడు వచ్చునో మనం ఎరుగక పోయినను దేవుడు నిర్ణయించిన కాలమందు అది తప్పక సంభవించును (అపొ.కా. 17:31).

కోతకోయువారు దేవుని దూతలు (మత్తయి 13:41; 25:31; యూదా : 14-15). గురుగుల అంతిమస్థితి నరకము (మత్తయి 5:22; హెబ్రీ 10:27; మార్కు 9:43,48). గురుగులకు గురుతుగా యున్న ఆత్మలు అగ్నిగుండములో పడవేయబడును. అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును (మత్త 13:42). ఈ పదములు నరకము యొక్క యాతనను వర్ణించుచున్నవి. అది భయంకరమైన నిస్సహాయ ప్రదేశము (లూకా 10:19-31; ప్రకటన 20 : 11- 15; మత్త 25:31-46).

సంతోషదాయకం యేమంటే విత్తనమైన గోధుమలను పోలిన ఆత్మలకు నిత్య బహుమానము లభించును (మత్త 13:43).చెవులు గలవాడు వినును గాకయను మాటలు, గురుగులను పోలిన ఆత్మగలవారు వాక్యమును విని మార్పు జెందవచ్చునని హెచ్చరిక చేయుచున్నవి. క్రీస్తుయొక్క బోధననుసరించుట ద్వారా నరకము నుండి తప్పించుకొన వచ్చును (రోమా 6:17-18; (1కొరింథీ 6:9-11).

**ముగింపు :**

ఈలోకంలో మంచి, చెడుగు ఒకదాని ప్రక్కన ఒకటి ఉంటాయి. గాని చివరకు ఒకానొక దినమందు అవి వేరు చేయబడ్తాయి. ఇప్పటి మట్టుకైతే ఈలోకం గోధుమలు గురుగులను పోలిన పొలమువలె యున్నది.

అంతిమ తీర్పు ఒకటి యున్నదని యేసుబోధించారు. పంట పెరిగిన తరువాత సంభవించుకోత దానికి గురుతుగా యున్నది. ప్రభువు మరల

వచ్చువరకు అవి పెరుగుతు యుండును. మనదేవుని కలసికొనడానికి మనము సిద్ధపడాలి (ఆమోసు 4:12).

అపవాది ఒకడున్నాడు, వాని ఉనికి ఎంతయదార్థమో, నరకమును అంతేయదార్థమని ఆయన బోధించారు. మనం కాంక్షించుచున్న పరలోకం ఎంత యదార్థమో, నరకముకూడ అంతే యదార్థము. దానిని మనం తప్పించు కోవాలి.

గురుగులను గూర్చిన ఉపమాన ము సంఘక్రమశిక్షణను గూర్చి బోధించుట లేదు. సంఘక్రమశిక్షణ ఈ ఉపమానము లో బోధించబడలేదు (రోమా 16:17-18; తీతు 3:10). అవసరం వచ్చినప్పుడు సంఘము క్రమశిక్షణను అమలు పర్చాలి (1కొరింథీ 5).

చివరిగా 'వెయ్యేండ్ల పాలన సిద్ధాం తమును, ఈ ఉపమానము ఖండించు చున్నది. గురుగుల ఉపమానము వెయ్యేండ్ల సిద్ధాంతము పరస్పర విరుద్ధములు.

**– లూయిస్ రష్మోర్**

## నరకంలో సాతానుడొకడున్నాడు
## (There is a Devil in Hell)

పరమందొక దేవుడున్నారు ఆయన ఎట్లుంటారు? దేవుడు సర్వశక్తి మంతుడు సర్వజ్ఞాని, సర్వాంతర్యామి, పరిశుద్ధుడు, కృపగలవాడు, దయగల వాడు, ప్రేమించువాడు క్షమించుటకు సిద్ధముగా యున్నవాడని ఇంతవరకు మనము చూచాము, ఆయన దయా సంకల్పము వలన అన్ని సంగతులను కంట్రోలు చేయుచున్నారు; ఆయన నీతిమంతులకు ప్రత్యేక దీవెనలనను గ్రహిస్తారు, దుష్టత్వాన్ని దుష్టుల క్రియలను రద్దుచేస్తారు.

దేవుడు సర్వశక్తిమంతుడే అయితే దుష్టత్వము ఎందుకు అంత ప్రబలి యున్నది?

దేవుడు సర్వశక్తిమంతుడే అయితే, అన్నీ ఆయన ఆధీనములో యుంటే దుష్టత్వము ఎందుకు ప్రబలి యున్నది? యని కొందరడుగుతారు. మంచికి భిన్నముగా చెడుగు ఎందుకు పనిచేయు చున్నది? దేవుడు విభజింపబడి యున్నారా? లేదా ఆయన అభీష్టాన్ని అమలు చేయలేక యున్నారా? ఈ ప్రశ్నలనడిగేవారు గమనించవలసినదియేమంటే దేవుడు సర్వశక్తిమంతుడే ఆయినను, శక్తిని వినియోగించేవాడు ఆయన ఒక్కడే కాదని తెలిసికోవాలి. మేలుకొరకు పరలోకమందు దేవుడెట్లున్నారో అట్లే నిశ్చయంగా సమస్త దుష్టత్వానికే కారకుడైన సాతానుడు నరకంలో యున్నాడు. కొందరు దీనిని నమ్మరు. దుష్టత్వము పాపము మానవుని పొరబాట్లవలన కలిగినవని వారు

నమ్ముదురు. అట్టిక్రియలకు అపవాది కారకుడని వారునమ్మరు. గాని అపవాది ఒకడున్నాడనిబైబిలు బోధించుచున్నది. యోబు 1:6-7 లో ఇట్లు వ్రాయబడి యున్నది: "దేవదూతలు యెహోవాసన్నిధిని నిలుచుటకై వచ్చిన దినముకటి తటస్థించెను. "ఆదినమున అపవాదియనువాడు వారితో కలిసివచ్చెను. యెహోవా -నీవు ఎక్కడనుండి వచ్చితివని వానినడుగగా అపవాది - భూమిమీద ఇటు అటు తిరుగులాడుచు అందులో సంచరించుచు వచ్చితినని యెహోవాకు ప్రత్యుత్తరమిచ్చెను".

**అపవాది వాని సామ్రాజ్యముపై అధిపతి :**

ఈ లేఖనము నుండి సాతానుడు మాటలాడును, తిరుగులాడునని మనం గ్రహించుకోగలము. సాతానుడు గర్జించు సింహమువలె ఎవని మ్రింగుదునా అని వెదుకుతిరుగుచున్నాడని 1పేతురు 5:8 చెప్పుచున్నది. అతడు కుయుక్తిపరుడని ఆదికాండము 3:1 చెప్పుచున్నది. అతడు మోసగాడని 2 కొరింథీ 11:3 చెప్పుచున్నది. సాతాను మోసగించుటయేగాక సమస్త బలముతోను నానావిధములైన సూచక క్రియలతోను, మహాత్కార్యములతోను మోసము చేయునని 2 థెస్స 2:7-9 చెప్పుచున్నది. సాతాను ఈలోకాధిపతియని మూడు సార్లు క్రీస్తుచెప్పారు. (యోహాను 12:31,14:30, 16:11). అపవాది ఈయుగ సంబంధ దేవతయని 2 కొరింథీ 4:4 చెప్పుచున్నది. అతడు అంధకారసంబంధమైన లోక నాధుడని ఎఫెసీ 6:12 చెప్పుచున్నది. వాడు దయ్యములకు అధిపతియై తన సామ్రాజ్యమును పాలించును (మత్తయి 12:24). వాడుపాలించు దయ్యములు అతని దూతలని చెప్పబడినది (ప్రక 12:7). వాడు అబద్ధికుడని, అబద్ధమునకు జనకుడని, నరహంతకుడని యేసు చెప్పారు (యోహాను 8:44).

**పాపము చేయువారందరికీ సాతానుడు రాజైయున్నాడు :**

సాతానుడు తన దూతలపై రాజు మాత్రమే గాక, పాపము చేయువారందరికీ వాడు తండ్రియు., రాజునైయున్నాడు. అందుకే పాపముచేయు వారితో యేసు "మీరు మీతండ్రియగు అపవాది సంబంధులని చెప్పారు (యోహాను 8:44). ఎలుమ అను గారడీ వానిని అపో.పౌలు అపవాది కుమారుడాయని సంబోధించాడు (అపో.కా. 13:10). సాతాను యొక్క క్రియలను చేయువారు ఉగ్రత పిల్లలని ఎఫెసీ 2:3 చెప్పుచున్నది. అక్రమ జీవితాన్ని జీవించువారు అపవాది పిల్లలని 1యోహాను 3:10 చెప్పుచున్నది. ఈలేఖనములను బట్టి అపవాది యొక్క సామ్రాజ్యము నరకము ఒక్కటి మాత్రమే కాదని గ్రహించుకోగలము. ఈలోకము

లో అపవాదిని బట్టినడుచుకొనువారు కూడ అతని సామ్రాజ్యమై యున్నారు. అందుకే అపవాది ఈలోకాధిపతియని 2 కొరింథీ 4:4లో పౌలు చెప్పాడు.

**సాతానుడు ఈ భౌతిక ప్రపంచాన్ని ఏలుట లేదు :**

సాతానుడు ఏరీతిగా ఈలోకాధిపతియై యున్నాడు? అతడు ఈలోకమును సృజించలేదు గనుక ఈభౌతిక ప్రపంచానికి కర్తకాడు. "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని బైబిలు చెప్పుచున్నది (ఆది.కా.1:1). "ఆకాశమందున్నవియు భూమియందున్నవియు దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని అవిసింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను, అధికారములైనను సర్వమును ఆయన యందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను, ఆయనను బట్టియు సృజింపబడెను" అని కొలస్స 1:16 చెప్పుచున్నది. సాతానుడు ఈ భౌతిక ప్రపంచ చలనమును, సూత్రములను పాలించువాడు కాదు గనుక ఆరీతిగా అతడు ఈలోకాధిపతి కాడు. "భూమియు దాని సంపూర్ణతయు లోకమును దాని నివాసులును యెహోవావే"యని కీర్తన 24:1 చెప్పుచున్నది. "అడవి మృగములన్నియు, వేయికొండల మీది పశువులన్నియు నావేగదా. కొండలలోని పక్షులన్నిటిని నేనెరుగుదును, పొలములోని పశ్వాదులు నావశమై యున్నవి. లోకమును దాని సంపూర్ణతయు నావేయని" దేవుడు చెప్పుచున్నారు (కీర్తన 50:10-11). ఈవిశ్వాన్నంతటిని తన శక్తిని బట్టి తానిచ్చిన సూత్రములచొప్పున దేవుడు చలింపజేయుచున్నారు. ప్రతి పురుగును, ప్రతిపక్షిని, ప్రతి జంతువును, ప్రతి మత్స్యమును తానిచ్చిన ఇంగిత జ్ఞానముచొప్పున దేవుడు పాలించుచున్నారు. ఈ సూత్రములను సాతానుడు మార్చలేడు. అందువలన ఈ విషయాల్లో అపవాది ఈలోకాధిపతికాడు.

**రాజకీయ రాజ్యములన్నిటికి దేవుడే పాలకుడు :**

ఈలోకకార్యములన్నిటిపైనను సాతానుడు సర్వశ్రేష్టపాలకుడు కాదు గనుక అవిషయంలో అతడు ఈలోకాధిపతికాడు. మహోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యములలో ఏలుచున్నాడని దానియేలు 5:21 చెప్పుచున్నది. ఆయన ఆయా రాజ్యములలో ఎవని స్థాపింపగోరునో వానిని స్థాపించును. "దేవుని వలన కలిగినది తప్ప మరిఏ అధికారమును లేదు. ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడియున్నవి" యని రోమా 13:1చెప్పుచున్నది. యేసుక్రీస్తు "సమస్తమైన అధిపత్యము కంటెను, అధికారము కంటెను శక్తికంటెను, ప్రభుత్వము కంటెను, ఈయుగమునందు మాత్రమే

గాక రాబోవుయుగమునందును పేరు పొందిన ప్రతినామముకంటెను ఎంతో హెచ్చుగా" యున్నవాడని ఎఫెసీ 1:21 చెప్పుచున్నది.

**కుయుక్తితో సాతానుడు పాలించును :**

సాతానుడు సృష్టికర్త, సంరక్షకుడు, భౌతికవిశ్వపాలకుడు కాకపోతే అతడు భూలోకరాజ్యములపై సర్వాధికారి కాక పోతే మరియేరీతిగా అతడు ఈలోకాధిపతియై యున్నాడు? సాతాను యెదుట సాగాలపడినీవే నాదేవుడవు అని చెప్పు వానికి మ్రొక్కేవారిని మనం ఎక్కడోగాని కనుగొనము. అతడు మన దేవుడు కాదని మనందరం నొక్కిచెబుతాము, గాని మనక్రియల ద్వారా అతనిని మనం గుర్తిస్తాము, ఘనపరుస్తాము. అతడెంత కుయుక్తిపరుడు, మోసగాడంటే, పాపము మంచి అన్నట్లును, అసత్యమే సత్యమన్నట్లును మనకగుపరుస్తాడు. అతడు సర్వలోకమును మోసపరచుచున్నాడని ప్రకటన12:9 చెప్పుచున్నది. పాప భోగములను గూర్చి బైబిలు చెప్పుచున్నది. గాని అవి స్వల్పకాలమేయని కూడ అది చెప్పుచున్నది (హెబ్రీ 11:25).

**మంచిని పాడుచేయుట ద్వారా పాపము చేతుము :**

సాతాను యొక్కకుయుక్తి ఎంత ఘోరమైనదంటే దేవుడు చేసిన మంచినే మనం దుర్వినియోగం చేయునటు మనలను అతడు ప్రోత్సహించును, ఈలోకభౌతిక సంగతులు మన పోషణ కొరకు, వస్త్రములకొరకు, వసతికొరకు, రాకపోకల కొరకు సృజింపబడెను, గాని ఆయాసంగతులను మన స్వార్ధం కొరకే, శారీరకకోరికల కొరకే వినియోగించు లాగున సాతానుడు మనలను శోధించును. ప్రతివాడు తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులుకొల్పబడినవాడై శోధింపబడును" (యాకోబు 1:14). ఈదురాశను మనం గమనించుకోవచ్చును గాని అదినాయిష్టం అని తలంచుకోవచ్చును. గాని యిట్టిస్వార్ధపరమైన దురాశల వెనుకనున్న వాడు అపవాదియే. వాటిని రేకెత్తించి, కోరికలను తీర్చుకొనజేయువాడు సాతానుడే. వాడు మన నాశనమును సంకల్పించును, నడిపించును; మనం పతనమవగా ఆనందించును.

**లోకతత్వాన్ని హెచ్చించుట ద్వారా పాపము చేయుదుము :**

మనలను శోధించుటకు అపవాది ఈలోకసంగతులను వినిమోగించుట వలన, "ఈలోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించిన యెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు. లోకములో ఉన్నదంతయు అనగా శరీరాశయు, నేత్రాశయు, జీవపుడంబమును తండ్రి

వలన పుట్టినవికావు, అవిలోక సంబంధమైనవే"యని మనకు చెప్పబడినది (1యోహాను 2:15-16).

మనకు తినడానికి తిండి, ధరించుకొనడానికి వస్త్రమును అవు సరమని ఆయన ఎరిగి యున్నాడని క్రీస్తు చెప్పారు (మత్తయి 6:32), గాని అవే మన జీవముకు ముఖ్యమని ఎంచితే పాపము చేయుదుము. "శరీరాను సారమైన మనస్సు మరణము" అని రోమా 8:5 చెప్పుచున్నది. "మీరు ఈలోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనుడి"యని మనకు చెప్పబడినది (రోమా 12:2). క్రైస్తవులు పైనున్నవాటి మీదనే గాని భూసంబంధమైన వాటిపై మనస్సు పెట్టకోకూడదు (కొలస్స 3:2).

మనం భౌతిక విషయాలను గూర్చి, లోకాశలను గూర్చి తలంచుచు శరీరాను సారమైన మనస్సుకలిగి యున్న పుడు పరమందున్న దేవుడు గాక సాతానుడు మన తండ్రియని గుర్తించిన వారమవు తాము. గనుక ఈలోక సంబంధ విషయాలను గూర్చి మృతులైన వారు కొద్దిమంది మాత్రవే. అనేకులు సాతానును వెంబడిస్తారు గనుక అతడు ఈలోకాధిపతియని వర్ణించబడినది. నరకము సాతాను యొక్క సామ్రాజ్యము. అక్కడ అతడు సంపూర్ణముగా పాలించును గనుక వానిని గూర్చి మనం జాగ్రత్తగా యుండాలి. అతని సేవకులు కాకూడదు.

## ఈషీషకు ఎవరు ?

### (Who was Shishak,any way?)

క్రీ॥పూ 931లో సొలొమోను మరణించిన తరువాత అతని కుమారుడగు రెహబాము ఇశ్రాయేలుకు రాజాయెను, అయితే కొంత కాలానికి ఉత్తరముననున్న 10 గోత్రముల వారు రెహబాము పై తిరుగుబాటు చేసి తమ దేశమును ఇశ్రాయేలు దేశముగా పిలుచుకొనుచుండిరి. రెహబాముతో యున్న రెండు గోత్రములు అనగా బెన్యామీను, యూదా గోత్రముల వారు తమ దేశమును యూదా దేశముగా నామకరణము చేసికొనిరి.

సొలొమోను రాజుగా యున్నప్పుడు తిరుగుబాటు చేయుచున్న యువకుడొకనిని ఐగుప్తు దేశమునకు అతడు బహిష్కరించెను. అతని పేరు యరొబాము. ఇప్పుడు సొలొమోను మరణించెను. యరొబాము బహిష్కరింపబడిన దేశము నుండి తిరిగి రాగా ఉత్తర భాగముననున్న ఇశ్రాయేలు దేశమునకు రాజుగా ఏర్పరచబడెను.

ఇశ్రాయేలు దేశమునకు యూదా దేశమునకు మధ్య స్నేహభావములు యేమీలేకుండెను. అట్లే రెహబాముకు, యరొబాముకు మధ్య స్నేహభావములు యేమీ లేకుండెను. సరిగదా యరొబాముకు, ఐగుప్తురాజైను ఫరోయగు షీషకుకు మధ్య స్నేహసంబంధములుండెను. షీషకు యెరూషలేముపై దండెత్తి దేవాలయములోని బంగారమును, వస్తువులను కొల్లగొట్టుకొని పోవునట్లు యరొబాము అతనిని పోత్సహించియుండెనా? అవునని కాని కాదని గాని చెప్పలేము గాని, అట్లు జరిగియుండెననుకొనుట న్యాయసమ్మతమే.

అయినను బైబిలు ఇట్లు చెప్పుచున్నది; "రెహబాము స్థిరపడి తాను బలపరచబడిన తరువాత అతడును ఇశ్రాయేలీయులందరును యెహోవా ధర్మశాస్త్రమును విసర్జించిరి. వారు యెహోవా యెడల ద్రోహము చేసినందున రాజైన రెహబాము యొక్క ఐదవసంవత్సరమందు ఐగుప్తురాజగు షీషకు వెయ్యిన్ని రెండు వందల రథములతోను అరువదివేల గుర్రపు రౌతులతోను యెరూషలేము మీదికి వచ్చెను. అతనితో కూడ ఐగుప్తు నుండి వచ్చిన లూబీయులు, సుక్కీయులు, కూషీయులు అనువారు లెక్కకు మించి యుండిరి. అతడు యూదాకు సమీపమైన ప్రాకారములను పట్టుకొని యెరూషలేము వరకు రాగా ప్రవక్తయైన షెమయా రెహబాము నొద్దకును షీషకునకును భయపడి యెరూషలేమునకు వచ్చి కూడియున్న యూదా వారి అధిపతులు యొద్దకును వచ్చెను" (2 దినవృత్తాంతములు 12:1-5).

ఈ సందర్భమును రాజుల గ్రంథము ఇట్లు చెప్పుచున్నది : "రాజైన రెహబాము యొక్క అయిదవ సంవత్సరమందు ఐగుప్తురాజైన షీషకు యెరూషలేము మీదికి వచ్చి యెహోవా మందిరపు ఖజానాలోని పదార్ధములను రాజనగరు యొక్క ఖజానాలోని పదార్థములను ఎత్తికొనిపోయెను. అతడు సమస్తమును ఎత్తికొనిపోయెను. సొలొమోనుచేయించిన బంగారపు డాళ్లను అతడు ఎత్తికొని పోయెను" (1 రాజులు 14:25-26).

ఈదండయాత్ర షీషకుకు గొప్ప విజయము. అది బహుశ క్రీ॥పూ॥ 925 లో సంభవించెను. ఈ విజయము అతనికి గొప్ప గర్వకారణమాయెను. అందువలన ఐగుప్తుదేశపు దక్షిణ రాజధాని యందున్న దేవాలయపు గోడలపై దానిని రికార్డు చేయించెను. అది ఇప్పుడు కర్నాకయని పిలువబడు పట్టణము.

ఆశిలాఫలకములపై అతడు సాధించిన అనేక విజయములను గూర్చి కూడ షీషకు చెక్కించెను.

ఈమధ్యకాలములో పురావస్తు శాస్త్రము పాతక్రొత్తనిబంధనలలోని

వ్యక్తులు, స్థలములను గూర్చి అనేక వాస్తవములను బయలుపరచెను. బైబిలు సంఘటనలను రుజువుచేస్తులభించిన రికార్డులన్నియును ముఖ్యముగా ఇశ్రాయేలు దేశము యొక్క శత్రువులచే వ్రాయబడెనని గుర్తుంచుకొనవలయును. తమకు లభించిన విజయములను గొప్పగా చిత్రీకరించుట ఇశ్రాయేలు శత్రువులకు ఆనవాయితీ. ఐగుప్తీయులు, అష్షూరీయులు, బబులోనీయులు మొదలగు వారి రికార్డులలో బైబిలులో చెప్పబడిన వ్యక్తులు, ప్రదేశములే యున్నవని కూడ గమనించుకోవాలి. అందువలన లేఖనములు చారిత్రాత్మకముగా యదార్ధములని గొప్పగా రుజువుగుచున్నది.

షీషకు ఎవరో వందలాది సంవత్సరములు మట్టుకు ప్రజలకు తెలియదు. అతనిని గూర్చి, అతని దండయాత్రలను గూర్చి బైబిలు ఒక్కటి మాత్రమే చెప్పుచువచ్చినది. ఆధునిక పురావస్తుశాస్త్రము వలన పురాతన చెక్కడములలోని వ్రాతలను తర్జుమా చేయుటలో బైబిలు అన్ని విషయములలోను యదార్ధమని రుజువగుచున్నది.

అయితే బైబిలు ఆత్మీయ గ్రంథమని జ్ఞాపకముంచుకొనుము. అదొక ఆశ్చర్యకరమైన దేవుని వాక్యమని చరిత్రపూర్వకముగా రుజువగుచున్నది.

– హార్వేపోర్టర్

## జీవితము యొక్క విలువను గుర్తించుట

(Realising the value of Life)

మనము చాలసంగతులు ఊహించుకొంటాము. ఈ ఉదయం తిరిగి లేస్తానని ఊహించుకొంటూ గతరాత్రి నిద్రపోయాను. దేవుడు మంచివాడు. గనుక నేను లేచాను. అయితే ఈ భూమిపై నాసయమం సంపూర్తి అయిపోతే నేను మరణం లేని మరొక లోకంలో నిద్ర మేల్కొనుట సుఖువే.

ఈఉదయం నాఉద్యోగానికి వెళ్లుచు ప్రతివారు తమ ఉద్యోగాలకో, ఆఫీసులుకో, త్వరత్వరగా వెళ్లుట గమనించాను. వారెంత ఆతురతతో వెళ్లుచున్నారంటే జీవితము యొక్క విలువలను మరచిపోయి ఆదుర్దాపడుచున్నట్లుగుపడ్డారు.

ఈనాటికి ఒక సంవత్సరం క్రితం నేను నాతల్లి మంచము యొద్ద నిలబడి ఆమెప్రాణము విడుచుట చూచాను. నాటినుంచి ప్రతి దినము కొరకు నేను దేవునికి మరింతకృతజ్ఞత కలిగియున్నాను. మానవశరీరము జీవించుట కొరకే పోరాడుతాది. మనం జీవించి, ఈ జీవితానందములను ఆస్వాదించాలని కోరుకొనడం మన సహజలక్షణం.

ఈలోకము విడిచివెళ్లిన వారి సందర్భములో మనకు కలుగు దు:ఖానికి అదొక కారణం.

మనం దినదినం జీవించడానికి, ప్రేమించడానికి, సంతోషించడానికి మరణం ఒక గొప్ప జ్ఞాపికయై యున్నది. మన దినములెన్ని యున్నవో ఎరుగము గనుక మనకియ్యబడిన సమయంలోని ప్రతిక్షణాన్ని అనుభవించగోర్తాము. దైవజనుడైన దావీదు ఇట్లు చెప్పాడు : "ఇది యెహోవా ఏర్పాటు చేసిన దినము. దీనియందు మనము ఉత్సహించి సంతోషించెదము" (కీర్తన 118:24). మరణించిన తరువాత మన జీవితాన్ని వర్ణించుటకు ఏశిలాఫలకము వస్తువును? సణిగేవారమా? విమర్శించే వారమా ? స్వార్థపరులమా ? గమ్యము లేనివారమా? కోపిష్టులమా?ఏమని మన జీవితంచెబుతాది?

ఈజీవితం శ్రేష్టమైనది. అది అనుగ్రహించు ఆనందాలు, తరుణాలు అంతులేనివి. నీసమయములో కొంత వ్యక్తి గతాభివృద్ధికొరకు దేవుని సేవకొరకు, యితరుల క్షేమాభివృద్ధి కొరకు ఎందుకు వినియోగించరాదు? మన జీవితాన్ని యితరుల కొరకు వెచ్చించితే, దాని విలువను తిరిగి పొందే అవకాశాలు మెందు?

-మైక్ కింగ్

## "మీరు చేయు దీని భావమేమిటి"

### ("What mean ye by this Service?)

ఇశ్రాయేలీయులు ఐగుప్తుబాని సత్వము నుండి విడుదల పొందుటకు గాను వారు పస్కాపశువును వధించి దాని రక్తమును తమ యిండ్లద్వార బంధపు పైకమ్మికిని రెండు నిలువు కమ్ములకును తాకింపవలెనని దేవుడు వారికి తెలియజేసెను. "యెహోవా ఐగుప్తీయులను హతము చేయుటకు దేశసంచారము చేయుచు ద్వారబంధపుపై కమ్మిమీదను రెండునిలువు కమ్ములమీదను ఉన్నరక్తమును చూచి యెహోవా ఆ తలుపును దాటిపోవును; మిమ్మును హతము చేయుటకు మీయిండ్లలోనికి సంహారకుని చొరనియ్యడు, కాబట్టి మీరు నిరంతరము మీకును, మీకుమారులకును దీనిని కట్టడగా ఆచరింపవలెను..... మరియు మీ కుమారులు మీరు ఆచరించు ఈ ఆచార మేమిటని మిమ్మును అడుగునప్పుడు యిది యెహోవాకు పస్కాబలి. ఆయన ఐగుప్తీయులను హతము చేయుచుమన యిండ్లను కాచినప్పుడు ఆయన ఐగుప్తులోనున్న యిండ్లను విడిచి పెట్టెను అని అనవలెనని చెప్పెను" (నిర్గమ 12:21-28).

1. పస్కాపండుగ : కొన్ని తరములు గడుచసరికి ఈ ప్రశ్న ఉద్భవించునని దేవుడు ముందే ఎరుగును, దేవుడు

ఐగుప్తీయులను హతము చేసినప్పుడు ఆయన ఇశ్రాయేలీయుల యిండ్లను దాటిపోయెనను దానికి జ్ఞాపకార్ధముగా పస్కాపండుగ యున్నది (నిర్గమ 12: 12-14; 27-30). ఆగొప్ప సంఘటన యొక్క జ్ఞాపకము చిరస్థాయిగా యుండునట్లు ఇశ్రాయేలీయులు ఏటేటా ఆచరించుచుండిరి. ఇశ్రాయేలీయులకు దేవుడు చేసిన గొప్ప విమోచనకు సాక్షిగా పస్కా ఉండెను. దేవుని యొక్క మహోచితమైన కృపకు నిరంతరజ్ఞాపక చిహ్నముగా పస్కాఉండి యుండెను. వారు పస్కా ఆచరించునంత కాలము ఇశ్రాయేలీయుల సంతతి తమ పూర్వీకులను దేవుడెట్లు విమోచించెనో వారు జ్ఞాపకముంచుకొనుటకు వీలుపడెను. ఈ జ్ఞాపకార్ధచిహ్నము వలన వారు దానిని మరచి పోలేరు.

**2. ఇంద్రధనస్సు :** నేటి పిల్లలు ఆకాశములో ఇంద్రధనస్సును చూచి దీనిభావమేమిటి? యని అడుగుదురు. దేవుడు నోవహునాటి పాప ప్రపంచమును జలప్రళయము రప్పించి నాశనము చేసెను. అయితే దేవుడు "సమస్త శరీరులు ప్రవాహజలముల వలన ఇకను లయ పరచబడరు. భూమిని నాశనము చేయుటకు ఇకను జలప్రవాహము కలుగదనెను". దానికి గురుతుగా ఆయన మేఘములో ధనస్సునుంచెను (ఆదికా 9:8-17). దేవుని యొక్క గొప్ప వాగ్దానమునకు ఆధనస్సు ఒక అందమైన చిహ్నము.

ఈలోకము మరొకమారు నాశనముగావించబడును. ఆది వాస్తవము. నీటి వలన గాక అగ్నివలన అది నాశనము గావించబడును. ఈ భూమియు దాని మీదనున్న కృత్యములన్నియు లయమై పోవును. క్రీస్తు యొక్క రెండవరాకడలో, ఈయుగాంత మందు ఆది సంభవించును (2పేతురు 3:10 -12). "అయితే ఆదినమును గూర్చియు ఆగడియను గూర్చియు తండ్రి మాత్రమే యెరుగును గాని, యే మనుష్యుడైనను పరలోక మందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరు. నోవహుదినదములు ఏలాగుండెనో మనుష్యకుమారుని రాకయును ఆలాగే ఉండును" (మత్తయి 24:36,37).

**3. ఓమెరు మన్నాపాత్ర :** ఓమెరు మన్నా పాత్రభావమేమిటి? ఇశ్రాయేలీయులు అరణ్యముగుండా 40 సంవత్సరములు ప్రయాణము చేసినప్పుడు దేవుడు వారికి మన్నా నిచ్చిపోషించెను. దీనికి జ్ఞాపకార్ధముగా ఒక ఓమెరుపట్టు పాత్రను దానితో నింపుడని దేవుడు వారికి సెలవిచ్చెను. "యెహోవా ఆజ్ఞాపించిన దేమనగా -నేను ఐగుప్తుదేశము నుండి మిమ్మును బయటికి రప్పించినప్పుడు అరణ్యములో తినుటకు నేను మీకిచ్చిన

ఆహారమును మీవంశస్థులు చూచునట్లు, వారు తమ యొద్ద ఉంచుకొనుటకు దానితో ఒక ఓమెరు పట్టు పాత్రను నింపుడనెను. కాబట్టి మోషే అహరోనుతో నీవు ఒక గిన్నెను తీసికొని దానిలో ఒక ఓమెరు మన్నానుపోసి మీవంశస్థులు తమ యొద్ద ఉంచుకొనుటకు యెహోవా సన్నిధిలో దానిని ఉంచుమనెను. యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఉంచబడుటకు సాక్ష్యపు మందసము ఎదుట అహరోను దాని పెట్టెను. ఇశ్రాయేలీయులు నివసింపవలసిన దేశమునకు తాము వచ్చునలుబదియేండ్లు మన్నానే తినుచుండిరి, వారు కనాను దేశపు పొలిమేరలు చేరు వరకు మన్నాను తినిరి. ఓమెరు అనగా ఏఫాలో దశమభాగము" (నిర్గమ 16: 32-36).

అంతగొప్ప జనసమూహము ప్రయాణము చేయుచు తమ్మునుతాము పోషించుకొనలేరు. భూఫలముల వలన అన్నిలక్షలాది మంది సంచరించుచు ఆహారమును సమకూర్చుకొనలేరు. దేవుడే ఆశ్చర్య రీతిగా వారిని పోషించెను.

ఆదేవుడే మనలను పోషింతు నని వాగ్దానము చేసారు. పిచ్చుకలను సయితము పోషించు దేవుడు మనకు వస్త్రములను ఆహారమును దయచేతునని వాగ్దానము చేసారు (మత్తయి 6:25-30,33). దేవుని కృపా బాహుళ్యమును మనం ఎల్లవేళలా జ్ఞాపకముంచుకోవాలి. దేవుడు ఆకాశమందున్నాడు. లోకమంతయు సక్రమముగానే యుండును !

ప్రభురాత్రిభోజనము : ప్రతి ఆదివారము రొట్టె ద్రాక్షారసములో పాలుపొందుటలో యున్న భావమేమిటి? యని మీపిల్లలడుగవచ్చును. అది ప్రభురాత్రి భోజనము.

1. అది క్రీస్తుయొక్క మధుర జ్ఞాపకార్థచిహ్నము. "నన్ను జ్ఞాపకముంచుకొనుటకై దీనిని చేయుడని" మన ప్రభువు చెప్పెను (1కొరింథీ 11: 24,25). మనం ఆయనను మరచిపోకూడదని ఆయన యొక్క ఉద్దేశ్యము. అయితే ఆయన జ్ఞాపకార్థముగా ప్రభువు దినమున చేయుమని ఆయన చెప్పినను అనేకులు దానిని మరచిపోయారు. ఆయన కోరినరీతిగా అనేక గుంపులవారు నేడు ప్రభువుబల్లను ఏర్పాటు చేయరు. వారు తమ రక్షకుని మరతురు. ప్రభురాత్రి భోజనము వారమునకు ఒక్కసారే అయినా అనేకులు ఆనాడు హాజరవ్వరు. వారు కూడ ప్రభువును మరతురు. ఈలోకంలో అనేకజ్ఞాపక చిహ్నములున్నా, ప్రభురాత్రి భోజనము వాటన్నిటికంటె శక్తి వంతమైనది. గతించుపోవుచున్న కాలము ఈజ్ఞాపక చిహ్నమును మరుగుచేయజాలదు ఆపనమ్మక క్రైస్తవుల అశ్రద్ధవలన

మాత్రమే అట్లు జరుగును.

**2.** అది ప్రభువు మరణమును ప్రచురించును "మీరు ఈరొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్లా ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు" (1కొరింథీ 11:26). సర్వయుగాలన్నిటిలోను అది గొప్పబలియై యున్నది. ప్రభురాత్రి భోజనము మానవుని కొరకు ప్రభువు యొక్క బలియాగమును గూర్చి సాక్షమిచ్చుచు యుండును.

**3.** క్రొత్తనింబంధనను ప్రచురించుగొప్ప జ్ఞాపకార్థ చిహ్నము అది. "యీపాత్ర నారక్తము వలననైన క్రొత్తనిబంధన"యని ప్రభువు చెప్పారు (1కొరింథీ 11:25). క్రీస్తు రక్తమునకు సాదృశ్యమైన ద్రాక్షారసము, దేవునికి మానవునికి మధ్య జరిగిన క్రొత్త నిబంధనకు గురుతు.

**4.** త్రోయలో యున్న సంఘము దీనిని ఆదివారమున ఆచరించిరి (అపొ.కా. 20:7). ఏ ఆదివారమని కొందరు అడుగుదురు. ఇక్కడొక సమానాంతరము న్నది: "విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచు కొనుము" (నిర్గమ 20:8). ఏ విశ్రాంతి దినము? అని మనం అడుగనక్కరలేదు. ఏలయనగా ప్రతివారములోను ఒకే ఒక్క విశ్రాంతి దినముండెను. అదేరీతిగా ప్రతివారములోను ఒకే ఒక్క ఆదివారమున్నది. ఆదినమందు ఆదిమ శిష్యులు ప్రభు రాత్రిభోజనము నాచరించుట కొరకు కూడుకొనిరి. మనం వారి మాదిరినను సరిస్తే ఆదివారముననే రొట్టెవిరు చుదుము.

**5.** యెరూషలేములో యున్న క్రీస్తుసంఘము దీనినాచరించుటలో ఎడతెగక యుండిరి (అపొ.కా. 2:42). వారు ఎడతెగకయుండిరనుటలో దానినాచరించుటలో అశ్రద్ధయేమీ చూపలేదని యర్థము. వారు ప్రతి ఆదివారమున ప్రభురాత్రిభోజనము నాచరించుటకు శ్రద్ధకలిగియుండిరి.

6. ప్రభువును మరచిపోవుట సులభమే. "కన్యక తన ఆభరణములను మరచునా? పెండ్లి కుమార్తె తన ఒడ్డాణమును మరచునా? నాప్రజలు లెక్కలేనన్ని దినములు నన్ను మరచియున్నారు" (యిర్మియా 2:32). ప్రభురాత్రి భోజనము నేర్పాటు చేయుటలో దేవుని జ్ఞానమును మనం చూడగలము. ఈ జ్ఞాపకార్థమును ఆచరించుటలో ప్రేమ ప్రజ్వరిల్లుచు యుండును. ప్రతివారము జ్ఞాపకముంచు కొంటే వారం అంతా అభివృద్ధిజెందుదుము. అది మనకవు సరము. అందుకే దానిని తప్పక ఆచరిస్తాము.

-లీరోయ్‌బ్రౌన్లో

## "ఫేలిక్సులు కావద్దు"

(అ.కార్య 24:24-27)

మతాలకు అతీతమైనదై....
మనిషికి ఆరోగ్యమును
మనస్సుకు ఆనందమును
చేకూర్చే హిత బోధను విని;
క్రీస్తును విశ్వసించలేదు ఫేలిక్సు !

ధనాపేక్షగల అధాకారులకు
భక్తిశక్తి రాహిత్యులకు
శోధకులైన బోధకులకు
నిలువుటద్దము వంటి లేఖనం
శస్త్రమై చికిత్స చేస్తుంది !

మానవ పద్ధతులు విడనాడి
హిత వాక్యప్రమాణం చేపట్టండి
క్రీస్తు బోధకు చెవి యొగ్గండి
దైవరాజ్య వారసులుకండి !

- సత్యవాక్కు, సెప్టెంబరు 1990.

**మీరు సత్యవాక్కు సాలు చందా చెల్లించారా? లేదా ఇప్పడే 50/- రూ॥లు పంపించి మీ పత్రిక కొనసాగించుకొనండి. క్రొత్తవారిని చేర్పించండి.**

**- ఎడిటర్**

పరిశుద్ధాత్ముడు ఒక వ్యక్తి. [illegible] లోకములో పనిచేయుచునే యున్నారు. పూర్వకాలమందు నానాసమయములలో నానావిధములుగా పనిచేసియుండినను నేడు ఆయన లిఖితపూర్వక గ్రంధము ద్వారా, పరిశుద్ధలేఖనముల ద్వారా పనిచేయుచున్నారు. క్రొత్తనిబంధసంఘారంభదినాల్లో లేఖనములు సంపూర్తి కాకమునుపు ఆయన అద్భుతరీతిగా పనిచేసినను నేడు అనాద్భుతరీతిగా వాక్యము ద్వారా పనిచేయుచున్నారు. నేడు పరిశుద్ధాత్మ శక్తివలన అద్భుతములు, స్వస్థతలు చేయుచున్నవారు లేఖనములను గ్రహించక ప్రజలను మోసగించుచు తమ మనోనేత్రములకు అంధకారము కలుగ జేసికొనియున్నారు. ఒకడు రక్షింపబడవలెనంటే లేఖనములను చదువవలెను. లేదా వినవలెను. వాటికి లోబడవలెనని సోదరులు హెచ్చరించిరి.

తాడేపల్లిగూడెంలో సోదరులు ఎ. రాజేంద్రకుమార్‌గారు అనేక శ్రమలకు, వ్యయప్రయాసలకు ఓర్చి నమ్మకమైన సువార్తపరిచర్య చేయు చున్నారు. స్థానిక సంఘము హాజరైన వారందరికీ మంచి భోజనము నేర్పాటు చేసిరి. సోదరులు సంతోషముతో తమ తమ గ్రామములకు తిరిగివెళ్లిరి.

2013 ఏప్రియల్ 24,25,26 తేదీలలో రామచంద్రపురం పదం వాటిపేటలో యున్న క్రీస్తుసంఘము గొప్పసువార్తకూటముల నేర్పాటు చేసిరి. ఆకూటములకు స్థానికులు పెక్కు సంఖ్యలో హాజరైరి. ప్రతిరాత్రి 7:30 గంటలకు కూటము ప్రారంభించబడెను. స్థానిక క్రీస్తుసంఘ అభిమాని, కాంట్రాక్టరు గణేష్ గారి ఆవరణలో బి.సి. హాస్టల్‌కు ఎదురుగా యున్న ఖాళీస్థలములో కూటములు జరిగెను. ఆమూడు రోజులలోను " దేవుని మనస్సు" అను అంశముపై సహోదరులు చక్కటి వాక్యసందేశముల నిచ్చిరి. మొదటిరోజున సోదరులు జాషువాగూటంగారు అంశముపై బోధించి బైబిలునుండి దేవుని మనస్సును గూర్చిన అనేక సత్యములను వెలికితీసిరి. రెండవ రోజున సోదరులు పి.యస్. ఆర్. జయపాల్, మరియు ఆఖరి దినమున సోదరులు పి. ప్రవీణ్ మరియు పి. ప్రేమ్ సుధీర్‌గార్లు చక్కటి వాక్యపరిచర్య చేసిరి. స్థానిక సువార్తికులు యన్. ప్రసాద్‌గారు సంఘస్థులతో కలిసి నిర్విరామ కృషిచేసి సువార్తకూటములను విజయవంతముగా నిర్వహించిరి.

# మీకొకగొప్పసదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500/- రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O. పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్‌విద్యార్థులకు, బోధకులకు, తర్ఫీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O.పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.

**Satya Vani**

#7-9-35, Sambamurth Street,
Kakinada - 533 004. Ph: 0884 - 2363722


**RNI Regd. No. 69973/98**
**Postal Regd. No. AP-VM/KD/02/2012-2014**


To

From:
SATYA VAKKU
P.O. Box 80, Kakinada - 533 001


Edited & Published by Joshua Gootam. Printed by him at Satya Vani Publication, Sambamurthy St., Kakinada - 533 004